# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 12.09.2025 | 24 క్యారెట్లు 11,050.00 | కిలో వెండి 1,39,900 | 27 °C | సంపుటి:3 | సంచిక:255

www.vishalabharati.com


## హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన




2 లో



## నా వెనుక మోడీ ఉన్నారు

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర విమర్శలు
- కౌంటర్ ఇచ్చిన బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు
- కొందరి కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరం లేదు
- కార్యకర్తలకు పార్టీ అన్యాయం చేయలేదన్నారు
- 60 శాతం కొత్తవారికి, 40శాతం పాతవారికి ఛాన్స్
- పార్టీలో ఇంకా 600 పోస్టులు ఉన్నాయన్నారు
- పార్టీలో అసమానతలు లేవని అన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తన వెనుక ఎవరూ లేరని, ఉన్నది ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు తెలిపారు. ఇవాళ ఆయన రాజాసింగ్ వ్యాఖ్యలకు పరోక్షంగా మీట్ ది ప్రెస్ లో కౌంటర్ ఇచ్చారు. కొందరి కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్యాయం చేయదని, 60 శాతం కొత్తవారికి, 40శాతం పాతవారికి అవకాశం ఇవ్వాలని పార్టీలో నిబంధన ఉందని తెలిపారు. ఆ ప్రకారమే కమిటీ ఏర్పడిందని, అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. పార్టీలో ఇంకా 600 పోస్టులు ఉన్నాయని తెలిపారు.
కార్యకర్తలందరికీ న్యాయం చేస్తామని, పార్టీలో అసమానతలు లేవని

మిగతా 2 లో




## బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్?

- తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు
- చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం
- 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం
- ఈ మేరకు గజెట్ జారీ కానుంది
- స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్
- రిజర్వేషన్ల అమలు కోసం అనేక వ్యూహాలు
- రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది

2 లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గవర్నర్ ఆమోద ముద్ర వేసారు. రిజర్వేషన్ల కోసం తాజాగా తీసుకొచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో, తెలంగాణలో 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గజెట్ జారీ కానుంది. ఇక, రిజర్వేషన్ల అంశం తేలటంతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. ఇటు ప్రభుత్వం జీవోలు సైతం జారీ చేసింది.



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. గ్రూప్-1 పోస్టులను అమ్ముకున్న కాంగ్రెస్ మంత్రులు, సీఎం కార్యాలయం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులను డిమాండ్ చేసినట్లు పలువురు విద్యార్థులు మీడియాలో చేస్తున్న ఆరోపణల పైన స్పందించిన కేటీఆర్.. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డారన్నారు. విలువైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని వెచ్చించి

## కాంగ్రెస్ గ్రూప్-1 పోస్టులు అమ్ముకుంది

- కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో ఫైర్
- మంత్రులు, సీఎం కార్యాలయం పైన ఆగ్రహం
- గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులు
- కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసింది
- ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డారు
- విడతల వారిగా డబ్బులు చేతులు మారాయి
- ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పరీక్షలు

మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దానం?

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాకరేపుతోంది
- ఎవరు బరిలో దిగుతారనే దానిపై చర్చలు
- కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే దానం నాగేందర్
- జూబ్లీహిల్స్‌లో తాను గెలుస్తానని ధీమా
- విజయం కోసం కృషి చేస్తానని హామీ
- జూబ్లీహిల్స్‌లో విజయం సాధిస్తే మంత్రి పదవి
- టికెట్ ఎవరికి కేటాయించినా తన వంతు కృషి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలకు ముందే అక్కడ రాజకీయం వేడెక్కింది. ఇక్కడ ఏ పార్టీ ఎవరిని బరిలో నిలుపుతుందనే దానిపై విపరీతమైన చర్చలు జరుగుతున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచేందుకు మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తితో ఉన్నారనే ప్రచారం సాగుతుంది. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఖైరతాబాద్ స్థానానికి రాజీనామా చేసి, జూబ్లీహిల్స్ నుంచి బరిలో నిలవాలని భావిస్తున్నారని కూడా వార్తలు

మిగతా 2 లో

## రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును త్వరగా చేపట్టండి

- రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలి
- కాంగ్రెస్ సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం
- అవసరమైన నిధులు ఉన్నాయి
- భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా
- రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం
- - బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే



2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
12.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



# విస్తృతంగా వాహనాలు తనిఖీ



**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధి పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. వాహనదారులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ .. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై కఠిన చర్యలు తప్పవు, వాహనాలు కలిగి ఉన్న ప్రతి వ్యక్తికి వెహికల్ పూర్తి పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహన దారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్?

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అనేక వ్యూహాలు చేసింది. తాజాగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయితీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు ఆమోదం కోసం గవర్నర్ వద్దకు పంపారు. గవర్నర్ నిర్ణయం ఎలా ఉంటుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సమయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోద ముద్ర వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు రేవంత్ సర్కార్ కు బిగ్ రిలీఫ్ గా కనిపిస్తోంది. దీని ఆమోదం ద్వారా ఇక.. తాజా రిజర్వేషన్ల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు ప్రారంభం కానుంది.

కొద్ది రోజులుగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్లను ఖరారు చేయడానికి తెలంగాణ హైకోర్టు గడువుగా నిర్ణయించింది. జూలై చివరి నాటికి రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సెప్టెంబర్ 30 నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అప్పటికే ప్రభుత్వం రాష్ట్రంలో మార్చి నెలలో నిర్వహించిన కుల గణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి అసెంబ్లీ రెండు బిల్లులను ఆమోదించింది.

రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. అయితే, రాష్ట్రం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఇంకా స్పందించకపోవడంతో, పెరిగిన బీసీ కోటాతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఆర్డినెన్స్ జారీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ నిర్ణయించింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు.. ఇప్పుడు గవర్నర్ అనుమతి పొందింది.




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు గవర్నర్ ఆమోదముద్ర వేశారంటూ కొన్ని వార్తలు వైరల్ గా మారాయి. అయితే వీటిపై అధికార వర్గాలు స్పందించాయి. పెండింగ్ లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఉన్నాయని క్లారిటీ ఇచ్చాయి. రిజర్వేషన్ల పై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని‰% గవర్నర్ వద్దనే పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపాయి. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు గవర్నర్ ఆమోదం ఇచ్చారని వచ్చిన వార్త అవాస్తవమని స్పష్టం చేశాయి.

ఇక ఈ బిల్లులకు ఆమోదముద్ర పడితే‰% త్వరలోనే స్థానిక సంస్థల నోటిఫికేషన్ విడుదల కానుంది. తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉంటుంది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు ఈసీ ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది. జిల్లాల వారీగా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తోంది. ఇటీవలనే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఇందులో 50 శాతం రిజర్వేషన్ల క్యాప్‌ను ఎత్తివేస్తూ ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెట్టింది. ఈ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పలికాయి. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్ కు పంపారు. వీటిని గవర్నర్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. అయితే ఈ బిల్లులపై గవర్నర్ న్యాయ సలహా కోరే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది.

# కాంగ్రెస్ గ్రూప్-1 పోస్టులు అమ్ముకుంది

**(మొదటి పేజీ తరువాయి)**
పోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని.. కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని తీవ్రంగా కేటీఆర్ విమర్శించారు.

గ్రూప్-1 పోస్టుల కోసం విడతల వారిగా డబ్బులు చేతులు మారాయని.. పలువురు విద్యార్థులు చేస్తున్న ఆరోపణల పైన ప్రభుత్వం స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూప్ వన్ అభ్యర్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నేరుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. తగిన విచారణ ఈ అంశంలో జరగాల్సిన అవసరం ఉంది అన్నారు.

ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశించినట్టుగా గ్రూప్-1 పరీక్షను మళ్లీ తాజాగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఒక జుడీషియల్ కమిషన్ వేసి.. ఉద్యోగాలను అమ్ముకున్న దొంగలెవరో తేల్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇది నిరుద్యోగులకు న్యాయం చేకూర్చడమే కాకుండా.. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఆపుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇది నిరుద్యోగుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చిందని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, కాసుల కక్కుర్తి కలిసి అనేక అవకతవకలకు కారణమయ్యాయని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతు కోసిందంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని ఒక వ్యాపారంగా మార్చిందన్నారు. అందుకే కోట్లాది



రూపాయలను తీసుకొని పోస్టులను అమ్ముకుందని కేటీఆర్ పలువురు విద్యార్థులు చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు. ఈ ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో ఫెయిల్ అవ్వడం వల్ల యువత నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందని, ఈ వైఫల్యాన్ని వారు ఎప్పటికీ క్షమించరని కేటీఆర్ అన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని, కేవలం మాటలతో కాకుండా చేతల్లో చూపించి యువత ఆశలను నెరవేర్చాలన్నారు.

# నా వెనుక మోడీ ఉన్నారు

**(మొదటి పేజీ తరువాయి)**
అన్నారు. పనిచేసే వాళ్ళను కమిటీలో తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియాతో బ్లాక్ మార్కెట్ చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కృత్రిమ కొరత ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. హైడ్రా కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తలాబ్ కట్టా కి వెళ్ళి హైడ్రా సర్వే చేసిందా ? అక్కడికి వెళ్లగలరా ? అని ప్రశ్నించారు. ఇండియా అలయెన్స్ లో ఐక్యత కొరవడిందని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు.

మోడీ, అమిత్ షా లతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఖర్గే మాట్లాడుతున్నారని, ఎమర్జెన్సీ కన్నా ప్రమాదం ఏముంటుంది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖను కాంట్రాక్టు వ్యవస్థతో నడిపించడం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండేండ్లు గడిచినా వ్యవస్థలేవీ సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. తెలంగాణలో పాలనకు పక్షవాతం వచ్చిందని అన్నారు.

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. తన భవిష్యత్ రాజకీయ నిర్ణయాలు, బీజేపీపై వ్యూహాలు, నాయకత్వంపై విమర్శలు ఇలా అనేక అంశాలపై రాజాసింగ్ స్పష్టమైన మాటలు చెప్పారు. రాజాసింగ్ మాట్లాడుతూ.. బీజేపీ అధిష్ఠానం నుంచి పిలుపు వస్తే నేను వెళ్లి కలుస్తా. పిలిస్తే బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నా అని అన్నారు. అయితే ఆయన మాటల్లో ఉన్న తీరుతో, బీజేపీ తనను గౌరవప్రదంగా ఆహ్వానిస్తేనే ముందుకు వస్తారని స్పష్టమైంది.

రాజీనామా అంశంపై రాజాసింగ్ తనదైన శైలిలో స్పందించారు. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయను.. ఏం చేస్తారు? కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే నేనూ చేస్తా అని ఆయన సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాంచందర్‌రావు రబ్బర్ స్టాంప్‌గా మారిపోయారు అంటూ ఆయన ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన బీజేపీ కమిటీపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కమిటీ రాంచందర్‌రావు వేశారా.. కిషన్‌రెడ్డి వేశారా? అంటూ ఆయన ప్రశ్నించారు.

తాజాగా బీజేపీలో ఏర్పడిన కొత్త కమిటీని ఆయన పూర్తిగా తిరస్కరించారు. ఈ కమిటీతో బీజేపీ అధికారంలోకి వస్తే.. నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా అని రాజాసింగ్ సవాల్ విసిరారు. పార్టీలో తప్పులు జరిగితే వాటిని ఎప్పుడూ బయటపెట్టడానికే.. తాను సిద్ధంగా ఉంటానని రాజాసింగ్ ప్రకటించారు. బీజేపీలో ఎప్పుడు తప్పులు జరిగినా మాట్లాడతా అని ఆయన అన్నారు. రాజాసింగ్ వ్యాఖ్యలతో తెలంగాణ బీజేపీలో మళ్లీ విభేదాలు బహిర్గతమయ్యాయి. ఆయన భవిష్యత్ నిర్ణయాలు, కిషన్‌రెడ్డి, ఇతర నేతలపై వ్యాఖ్యలు రాష్ట్ర బీజేపీలో తలనొప్పిగా మారే అవకాశముంది. మొత్తం మీద, ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు మళ్లీ ఆయనను వార్తల్లో నిలిపాయి. ఒకవైపు పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వస్తే బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడం, మరోవైపు కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులపై ఘాటు విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును త్వరగా చేపట్టండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల విషయాల చర్చించారు. ఈ మేరకు గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రైల్వేతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి తోడ్పడే ప్రత్యేక రైల్వే లైనుతో పాటు పలు ప్రాజెక్టులను వివరించారు.

ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలని సూచించారు.

భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందని ప్రస్తావించారు.

కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం తయారు చేసిందన్నారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని హైవేకు ఇరువైపులా ఒకటిన్నర కిలోమీటరు దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్ - చెన్నై, హైదరాబాద్ - బెంగుళూరు హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని సీఎం రేవంత్ రైల్వే అధికారులకు సూచించారు.

హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు వివరించారు. దాదాపు 362 కి.మీ మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు.

**త్వరగా చేపట్టండి - సీఎం రేవంత్**
వికారాబాద్ - కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో పాటు గద్వాల - డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్ జిల్లాలో రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని, కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ , ఎంపీ కడియం కావ్య , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన

- తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు వదలడం లేదు
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావం
- గురువారం జిహెచ్ఎంసి పరిధిలో భారీ వర్షం
- అనేక కాలనీలు జలమయమయ్యాయి
- రహదారులన్నీ చిత్తడిగా మారాయి
- 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది
- 14వ తేదీ వరకు హైదరాబాదులో వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సెప్టెంబరు రెండో వారం వచ్చినప్పటికీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వర్షాలు వదలడం లేదు. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో గురువారం జిహెచ్ఎంసి పరిధిలో వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం నుంచి హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో సుమారు రెండు గంటలుగా వర్షం కురుస్తోంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో అనేక కాలనీలు జలమయమయ్యాయి. హైదరాబాద్లో చినుకు పడితేనే నగర రహదారులన్నీ చిత్తడిగా మారుతాయి. అటువంటిది కుండపోతగా వర్షం కురిస్తే అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్ నగర్ తో పాటు అబ్దుల్లాపూర్మెట్ తదితర ప్రాంతాలలో భారీ వర్షం కురుస్తోంది. సుమారు గంటన్నర పాటు కురిసిన భారీ వర్షంతో 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది.

హైదరాబాద్లో, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట, ఎస్సార్ నగర్, మియాపూర్, కొండాపూర్ ప్రాంతాలలో కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇదిలా ఉంటే భారీ వర్షం కారణంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు జాతీయ రహదారి వరదనీటితో మునిగిపోయింది. జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు ఇబ్బంది ఏర్పడింది. దీంతో వాహనదారులు జాతీయ రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు భారీ వర్షంతో విజయవాడ హైదరాబాద్ నేషనల్ హైవే పైన ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారి పైన మోకాళ్ళ లోతు నీళ్లు ప్రవహిస్తూ ఉండటంతో హయత్ నగర్ నుంచి సిటీ వైపు వెళ్లే వాహనాలు భారీ వరద నీటి కారణంగా నిలిచిపోయాయి. ఇక వాహనదారులకు ఇబ్బంది నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల నాలుగు రోజులపాటు హైదరాబాద్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈనెల 14వ తేదీ వరకు హైదరాబాదులో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. గురు, శుక్రవారాలలో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిన్న కూడా హైదరాబాద్లో అనేక ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నగర వాసులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దానం?

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాకరేపుతోంది
- ఎవరు బరిలో దిగుతారనే దానిపై చర్చలు
- కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే దానం నాగేందర్
- జూబ్లీహిల్స్‌లో తాను గెలుస్తానని ధీమా

**(మొదటి పేజీ తరువాయి)**
వస్తున్నాయి.

జూబ్లీహిల్స్‌లో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేయడంతో పాటు, ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచే పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తానని దానం నాగేందర్ కాంగ్రెస్ అధిష్టానానికి హామీ ఇచ్చారని... ఇందుకు వాళ్లు కూడా సుముఖత వ్యక్తం చేశారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో సాగుతుంది. అంతేకాకుండా జూబ్లీహిల్స్‌లో విజయం సాధిస్తే ఆయనకు మంత్రి పదవి లభించే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం తెరమీదకు వచ్చింది.

అయితే ఇందుకు సంబంధించి దానం నాగేందర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తాననే ప్రచారంలో నిజం లేదని చెప్పారు. దానం నాగేందర్ గురువారం రోజున ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని అన్నారు. అక్కడి నుంచి తాను పోటీ చేయనున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. పార్టీ టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఇక, జూబ్లీహిల్స్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ మరణంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. మాగంటి గోపినాథ్ జూన్ 8వ తేదీన మరణించగా... అక్కడ ఆరు నెలలలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోకవర్గ ఉప ఎన్నికకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రధాన పార్టీలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీపై ప్రణాళికలు రచిస్తున్నాయి.

బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని చూస్తుండగా.. . కాంగ్రెస్ కూడా ఆ స్థానాన్ని దక్కించుకోవాలనే ఆలోచనలు చేస్తుంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పలువురు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా మాజీ ఎంపీ మహ్మద్ అజహరుద్దీన్, గతంలో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి ఓడిన నవీన్ యాదవ్‌ల పేర్లు ముందు వరుసలో వినిపించాయి. అయితే అజాహరుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం... ఆయన పేరును గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది. దీంతో నవీన్ యాదవ్‌కు రూట్ క్లియర్ అయిందనే ప్రచారం సాగుతుంది. అయితే మరికొందరు నేతలు కూడా కాంగ్రెస్ టికట్ కోసం వారి వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మరి కాంగ్రెస్ అధిష్టానం చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచిచూడాల్సి ఉంది.

## పంటల రసాయన వాడకాలపై అవగాహన కల్పించాలి

**మునుగోడు, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో రైతంగం ఆరునిసలు కష్టపడి సాగుచేసిన పంటకు ఒకవైపు యూరియా ఎరువుల కొరత మరొకవైపు వర్షాలు కురవడంతో పంటలు వైరస్ బారిన పడుతున్నాయి రైతుల సాగు చేసిన పంటలపై ప్రతి క్లస్టర్లో వ్యవసాయదారులకు రసాయనాలు ఎలా వాడాలో ఏ మోతాదులు వాడాలో తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, రసాయన ఎరువులు అమ్మే వ్యాపారులకు సరైన అవగాహన లేకపోవడం వలన కూడా రైతు పంట నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి,పంటలకు ఏ రసాయనాలు వాడాలో తెలియక అధిక ధరలకు తెచ్చి అధిక మోతాదులో వాడడం వలన రైతాంగం ఆర్థిక నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు ఆశిస్తున్న వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించాలని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు.



## యూత్ కాంగ్రెస్ కార్యవర్గ విస్తరణపై రాష్ట్ర అధ్యక్షుడు ఆగ్రహం



**దేవరుప్పుల, విశాలభారతి:**
దేవరుప్పుల మండలంలో ఇటీవల ప్రకటించిన మండల యూత్ కాంగ్రెస్ పదవులు చెల్లవని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ తెలియజేశాడు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులను కాదని ఇతరులకు పదవులు ఇవ్వడం పట్ల మండల నాయకులు రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయగా జక్కిడి శివచరణ్ జనగామ జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాడు. కార్యవర్గ విస్తరణకు అనుమతులు లేకున్నా దేవరుప్పుల మండలంలో ఏ విధంగా కార్యవర్గాన్ని ప్రకటించారని అడిగి వెంటనే ఆ నియామకాలు చెల్లవని, ఆదేశించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకుల పదవులను తీసేయడానికి ఎవరికీ హక్కులు లేవని ఆయన తెలియజేశాడు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల అధ్యక్షుడు పులి గిల్ల వెంకన్నను రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
12.09.2025
హైదరాబాద్
3
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily

## మృతుడి కుటుంబానికి సబితా రెడ్డి పరామర్శ



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం పరామర్శించారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి కి చెందిన పోరెడ్డి రవీందర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం సబితా రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం మృతుడి సోదరుడు ధర్మారెడ్డి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.





## ఉత్తమ అవార్డు పొందిన శివ గారి కిరణ్ కుమార్

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని హరిజన కాలనీ , నీర్మల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ శివగారి కిరణ్ కుమార్ గారికి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది..మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో దేవరుప్పుల మండల విద్యాధికారి శ్రీమతి గుంటిపల్లి కళావతిచేతుల మీదుగా మండల ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ, మండల స్థాయిలో ఈ అవార్డ్ రావడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ నా పైన మరింత బాధ్యతని పెంచిందని తెలియచేశారు.అవార్డ్ రావడంలో నాకు సహకరించిన మా పాఠశాల సిబ్బందికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా అమృత పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శంషాబాద్ మండలం నుండి ఐదుగురు ఎంపిక అయ్యారు.హోఅందులో నుండి చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అమృత ఎస్ జి టీ ఉపాధ్యాయురాలు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అమృత మాట్లాడు తూ ఉత్తమ విద్యార్థుల తీర్చి దిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సమాజంలో విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన యాచారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నరసింహను స్థానిక పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పాఠశాల అధ్యాపక బృందం కొనియాడుతూ వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత అతన్ని ఈ స్థాయికి చేర్చాయనీ పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనంద్ జోసెఫ్,, గోవర్ధన చారి, గోపాల్, జగదీష్ కుమార్, వెంకట్ రెడ్డి, విజయకుమారి, నీరజ, మమత తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు రాజేంద్ర నగర్ నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ తో కలిసి పాల్గొన్న కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా గండిపేట మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర, మండల విద్యాధికారులు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్పొరేషన్‌లోని నాయకులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం

**మునుగోడు, విశాలభారతి:**
మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయములో పనిచేస్తునటువంటి గ్రామ పంచాయతీ కార్మికుడు రవిరాల శ్రీను ఎలక్ట్రీషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న పట్టణ కేంద్రానికి చెందిన సామజిక సేవకులు కంచర్ల సందీప్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులతో కలసి మృతుని కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగ్ 2,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సందీప్, దుబ్బ పురుషోత్తం, పందుల నర్సింహ, పందుల సుధాకర్, తదితరులు, పాల్గొన్నారు.

# యూరియా పంపిణిలో "చిల్లర" దందా..?

**మహబూబాబాద్, విశాలభారతి:**
చిట్టేడు.., చిట్టేడు.., పుట్టెడు అన్నట్లుగా ఒక్కో యూరియా బస్తాకు రూ. 24 "చిల్లర" లేవంటూ కురవి మండల వ్యవసాయ అధికారి కనుసన్నాల్లో దోచుకుంటున్నారు. అందుకు మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని సొసైటీలే నిదర్శనం. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఒక్కో యూరియా బస్తా రూ.266 లకే రైతులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, మండల వ్యవసాయ అధికారి సహకారంతో సొసైటీ నిర్వాహకులు బస్తాను రూ. 300 లకు అమ్ముతున్నారు. గదెట్లా.., అనుకుంటున్నారా..? ఒక్కసారి లెక్క తెల్చుకుందాం మరి. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఒక్కో బస్తా యూరియాకు రూ. 266, అమాలీలకు రూ.10, మొత్తం రూ. 276 వందలు మిగతా రూ. 24 "చిల్లర" లేదంటూ నొక్కేస్తున్నారు. దీంతో రైతుల నుండి ఒక్కో యూరియా బస్తాకు మొత్తం రూ. 300 అంటే ఒక్కో బస్తా మీద రూ. 24 అక్రమ లాభం దోచుకుంటున్నారు. రైతులు సరిపడా చిల్లర దొరక్క రూ.300 ఇస్తే "చిల్లర లేదు" అన్న ఒక్క అబద్ధంతో మరింత దోపిడి సాగిస్తున్నారు. ఒక బస్తా కొనుగోలు చేసిన రైతు వద్ద నుంచి 24 రూపాయలు, రెండు బస్తాలు తీసుకున్న రైతు వద్ద నుంచి 48 రూపాయలు ఇలా "చిట్టేడు.., చిట్టేడు.., పుట్టెడు" అన్నట్లుగా వేలకు.., వేలు కూడబెట్టుకొని తలా పిడికెడు పంచుకుంటున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. యూరియా పంపిణిలో అనేక అవకాతవకలు జరిగాయని,



- రూ.266 యూరియా బస్తా.., రూ.300 లకు దోపిడి..?
- రైతుల కష్టార్జితం బలవంతపు వసూళ్లకేనా?
- చిల్లర పేరుతో అదనపు వసూళ్లు బస్తా పై 24 రూపాయల అక్రమ వసూలు



సబ్సిడీ యూరియా ఒక్కంటికి రూ. 266 ఉండగా రైతులు చిల్లర సరిపడా లేక రూ. 300 ఇస్తే "చిల్లర " లేదంటూ బస్తాకు రూ. 24 చొప్పున వేలకు, వేలు దోచుకుంటు దందా చేస్తూ మండల వ్యవసాయ అధికారి సమక్షంలో తలా పిరికెడు పంచుకుంటున్నారు. ఫైరవీ దారులకు, వ్యవసాయ భూములు లేనివారికి టోకెన్లు జారీ చేసి యూరియా పంపిణి చేశారు. వచ్చిన లోడ్ ఆడాహుడిగా కొంత మేరకు పంపిణి చేసి లేదంటూ బడా నాయకులకు దొంగ చాటున యూరియా తరలించారని వస్తున్న ఆరోపణలపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరుపాలని రైతుల పక్షాన యువరైతు బానోత్ దేవేందర్ నాయక్ కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు బీయన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి ఇతరులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలతో ప్రజల్లో ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానే ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేలా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు విస్తృతంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గజ్జ రామకృష్ణ యాదవ్, దెంది రామ్ రెడ్డి ముచ్చర్ల సంపత్ కుమార్, వరికుప్పల సుధాకర్, పొలముని రామకృష్ణ, అరవింద్ నాయక్, దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి, మస్కు ఈశ్వర్, వెంకట్ రెడ్డి, గులాం అక్బర్, వరికుప్పల తిరుమలేష్, జయప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద వ్యాపారుల వరకు అందరికీ ప్రభుత్వం రుణసదుపాయాలు అందిస్తున్నందున వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ సూచించారు.గురువారం స్థానిక ప్రగతి నగర్‌లోని శ్రీ పట్టాభిరామాంజనేయ స్వామి దేవాలయంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన "ప్రభుత్వ పథకాలు %-% అవకాశాలు వినియోగం" సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సమాజంలోని చిన్న వ్యాపారుల నుండి పెద్ద వ్యాపారులు వరకు, అంతేకాక వ్యాపారం చేయాలని ఆశపడుతున్నవారికి కూడా ఆర్థిక సహకారం అందించడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. అర్హతలకు అనుగుణంగా వ్యాపారం కోసం అవసరమైన రుణాలను మంజూరు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అందుబాటులో ఉంచాయి. వీటిని సద్వినియోగం చేసుకుంటే వ్యాపార రంగంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది" అని శివప్రసాద్ తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డా. ఏ.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ, "ప్రగతి నగర్‌తో నాకు అనుబంధం ప్రత్యేకం. ప్రజలతో మమేకమై, వారిని ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం మా లక్ష్యం. అందుకే వర్ణభేదం లేకుండా సమాజ అభివృద్ధి కోసం ఇటువంటి సదస్సులను నిర్వహి




- లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్

స్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఐ.సి. అధికారి మాధవి, బ్రాహ్మణ ఐక్యవేదిక సభ్యులు ఆనంద్, శిరీష, శైలజ, లక్ష్మీనారాయణ, సురేష్, పద్మలత, ఫణి, పవన్, ఆలయ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, ఆలయ అర్చకులు స్వామి కృష్ణమాచార్యులు, సోమేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి గోవర్ధన్ రెడ్డి విగ్రహ పున ప్రతిష్ట



### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

**మునుగోడు, విశాలభారతి:**
నియోజకవర్గం చండూరు పట్టణ కేంద్రంలో స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి విగ్రహ పున ప్రతిష్టను గురువారం రోజున మండల నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి తన తండ్రి రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి విగ్రహాన్ని పున ప్రతిష్టించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలకు ఎన్నో సేవలు చేసిన మహనీయుడని కొని ఆడారు, ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి,వివిధ మండలాల ముఖ్య నాయకులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల సాయుధ పోరాటం తోనే
# తెలంగాణలో వెట్టి చాకిరీ విముక్తి

- రజాకార్ల దాష్టీకాలు, దొరల అరాచకాల నుండి విముక్తి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి.

**మహబూబాబాద్, విశాలభారతి:**
కమ్యూనిస్టుల సాయిధ పోరాటంతోనే తెలంగాణలో రజాకార్ల దాస్టికాలు, దొరల అరాచకాల నుండి, వెట్టి చాకిరీ నుండి ప్రజలకు విముక్తి కలిగినదనిహో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారధి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా పెరుమాళ్ళ సంకీస గ్రామంలో ఆనాడు రజాకార్ల దాడిలో 22 మంది సజీవ దహనమైన ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఎగురవేసి వారికి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా బి విజయ సారథి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, దేశ్ముక్ ల రాక్షస పీడన నుండి నాటి తెలంగాణను విముక్తి చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి, ముగ్ధం మొహినుద్దీన్ ,బద్దం ఎల్లారెడ్డి, ల నాయకత్వంలో సాగిన మహోత్తర పోరాటం లో 4వేల మంది కార్యకర్తల త్యాగాలతో లక్షల ఎకరాల భూమిని పంచి, వేల గ్రామాలను విముక్తి చేసి, నిజాం ను తరిమి కొట్టిన వీరోచిత పోరాటమని, దానిలో భాగంగా ఈ గ్రామం లో 22మందిని, నిజాం మూకలైన రజాకార్లు సజీవ దహనం చేశారని వారి త్యాగాలతోనే ఈ ప్రాంతంలో వెట్టి విముక్తి



కలిగినదని అన్నారు మానుకోట జిల్లాలో చరిత్రాత్మకమైన ఈ ప్రాంతంలో స్మారక చిహ్నం గ్రామంలో ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, కట్టేబోయిన శ్రీనివాస్ నాయకులు నెల్లూరి నాగేశ్వర్ రావు, తురక రమేష్, కరణం రాజన్న, కే ప్రభేష్, బుడమ వెంకన్న, రామగోని రవి, రేపకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
12.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





బెంగళూరులోని విధాన సౌధలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి. కె. శివకుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుటుంబం



## సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ కల

**సికింద్రాబాద్, విశాలభారతి:** నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చటం తన స్వప్నమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడం సంతోష్ కుమార్ అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పకడ్బందీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరిగిందన్నారు. సీతాఫల్మండి డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లోని 28 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను బుధవారం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇంచార్జి అడం సంతోష్ తో కలసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పేద వాడి కన్నీరు తుడవడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేదల కన్నీళ్లు తుడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేద ప్రజలకు మంచి జీవితాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. అడం సంతోష్ కుమార్ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గొప్పగా ఆత్మగౌరవంతో బతకాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం. 8 ఏళ్ల నుంచి డబల్ బెడ్ రూమ్ ల కోసం సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న వారి కుటుంబాల్లో సంతోషం నింపడం నా అదృష్టంగా భావిస్తున్నాను, గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అని పేర్కొన్నారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, పూర్తిగా అధికార యంత్రాంగమే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేసి అర్హులను గుర్తించింది అని వివరించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణి

**తిరుమలగిరి, విశాలభారతి:** లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో,లయన్ అయిత శ్రీనివాస్ జన్మదిన రోజు సందర్బంగా తిరుమలగిరి మున్సిపాలిటీలో మరుగుదొడ్లు పారిశుధ్య కార్మికుడు కు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులులయన్ జి మురళీధర్, సెక్రటరీ లయన్ డా. డి. రమేష్ నాయక్, ట్రెజరర్ లయన్ బి సుంధర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## బ్లడ్ బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటన

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించారు. ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో, వెంటనే స్పందించిన ఆయన జలమండలి అధికారులతో కలిసి కాలనీ పరిస్థితిని పరిశీలించారు. కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి వెంటనే స్పందించి, బ్లడ్ బ్యాంక్ కాలనీ పరిసర కాలనీల్లో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసర్ బాలు, కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గంజాయి,డ్రగ్స్ మాఫియా పై ఉక్కుపాదం మోపాలి



**చౌటుప్పల్, విశాలభారతి:** హైదరాబాద్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో 12 వేల కోట్ల విలువైన మెఫీడ్రోల్ డ్రగ్స్ ను మహారాష్ట్ర పోలీసులు పట్టుకోవడం జరిగింది గత కొంతకాలంగా చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ తయారు చేస్తూ దేశ విదేశాలకు తరలిస్తున్నారు బొంబాయి బంగ్లాదేశ్ చెందిన యువతని అరెస్టు చేయడంతో మహారాష్ట్ర పోలీసులు ఆపరేషన్ నిర్వహించి రోజువారి కూలీలుగా అక్కడ పనిచేస్తున్నట్టు వెళ్లి దీని బట్ట బయలు చేయడం జరిగింది ఆపరేషన్ నిర్వహించిన మహారాష్ట్ర పోలీసులను అభినందిస్తున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిఘా వ్యవస్థ పూర్తిగా డ్రగ్స్ అరికట్టడంలో విఫలం అయింది అని ఈ ఘటన ద్వారా తెలుస్తుంది డివైఎఫ్ఐ గా గంజె డ్రస్సును అరికట్టాలని జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. కావున ప్రభుత్వం కెమికల్ పరిశ్రమల పేరుతో డ్రగ్స్ తయారు చేస్తున పరిశ్రమల మీద దృష్టి పెట్టాలన్నారు దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ తయారీ మూట తెలంగాణలో పట్టుబడడం అనేది భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది.

## భాస్కుల అంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల



**దేవరుప్పుల, విశాలభారతి:** విద్యావనరుల కేంద్రం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనముగా సన్మానించారు. ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ శ్రీమతి అండాలు విచ్చేసి విద్యాబుద్ధులు నేర్పించే మీరు ఇంకా ఉన్నత అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో పదిహేను మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఇందులో భాగంగానే సింగరాజుపల్లి హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అయిన అంజయ్య బాస్కుల గారిని శాలువా బొకే లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** నాగోల్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ వృద్ధుడి ప్రాణాలను బలి తీసుకుంది. చాంద్రాయణ గుట్టకు చెందిన మహ్మద్ ఖాజా మెయినుద్దీన్ (70) ప్రతిరోజూ పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవారు. మంగళవారం రాత్రి (10.09.2025) పనులు ముగించుకుని నాగోల్‌లోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గర టీ తాగడానికి వెళ్లారు. తిరిగి తన బైక్ వైపు వస్తుండగా నాగోల్ నుండి బండ్లగూడ వైపు వేగంగా వస్తున్న గుర్తు తెలియని నల్లరంగు ద్విచక్ర వాహనం ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మెయినుద్దీన్ తీవ్ర గాయాలు పొందగా, స్థానికులు వెంటనే ఆయనను నక్షత్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే రాత్రి 11:57 గంటలకు వైద్యులు ఆయనను మృతుడిగా ప్రకటించారు. మృతుడి కుమారుడు విహిద్ హుస్సైన్ (25) ఫిర్యాదు మేరకు చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ నంబర్ 659/2025గా బీఎన్ఎస్ సెక్షన్ 106 కింద కేసు నమోదు చేశారు.

## మజీద్‌పూర్ పాఠశాలపై ఎన్సీఈఆర్టీ బృందం ప్రశంసలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి :** మజీద్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఎన్సీఈఆర్టీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ శ్రీమతి పద్మా యాదవ్ సందర్శించారు. "ఏ స్టడీ ఆన్ ఎఫ్ ఎల్ యన్ ఇన్నిటిటివ్స్ ఇన్ ఇండియా " అనే కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీఆర్టీ ఫ్యాకల్టీ సభ్యుడు జె. శ్రీనివాసులు కూడా ఆమెతో పాటు పాల్గొన్నారు. ప్రొఫెసర్ పద్మా యాదవ్ పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ %ద% న్యూమరసీ ( ఎఫ్ ఎల్ యన్ ) కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమం అమలు విధానాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో విశ్లేషించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో చర్చిస్తూ, వారి అభిప్రాయాలు, అనుభవాలను తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న బోధన, శిక్షణా విధానాలు, విద్యా వాతావరణం అన్నీ కార్పొరేట్ స్కూల్‌లకు సాటిగా ఉన్నాయని ప్రొఫెసర్ పద్మా యాదవ్ ప్రశంసలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా



- కార్పొరేట్ స్కూల్ స్థాయిలో ఉన్నత ప్రమాణాలు
- ప్రొఫెసర్ పద్మా యాదవ్

ఇలాంటి నాణ్యమైన విద్య అందిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ అనంతరం తల్లిదండ్రులతో సమావేశమై, ఉపాధ్యాయుల బోధనా విధానంపై వారి అభిప్రాయాలు, పాఠశాల అభివృద్ధి పట్ల వారి స్పందనలు తెలుసుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్లాపూర్ మెట్టు ఎంఈఓ జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి సహా పలువురు ఉపాధ్యాయులు,అధికారులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి



**మణుగూరు, విశాల భారతి :** పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు లేని పేదలు సిపిఎం కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం మరిచిందని విమర్శించారు. పేదలందరికీ ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, మండలంలో గుర్తించిన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వాటిని నిరుపేదలకు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పేదలందరికీ 18 రకాల వస్తువులు రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని కోరారు, పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పోరాటం ఉధృతం కాకముందే ప్రభుత్వ స్థలాలను ప్రజలకు పంచే కార్యక్రమం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యు లు పిట్టల నాగమణి, మాచారపు లక్ష్మణరావు, పల్లె చంద్రయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**మణుగూరు, విశాలభారతి:** ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో తేల్లూరి శ్రీనివాసరావు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేపాకుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ ను కుదిస్తూ కూలీల పొట్ట కొడుతుందని ఆరోపించారు. పని ప్రదేశం లో ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు మండుటెండల్లో చేతులకు బొబ్బలు వచ్చేలా పనులు చేసిన నేటికీ కూలీలకు వేతనాలు అందించకపోవడం దారుణమన్నారు. మూడు నెలల వేతనాలు లేక కూలీలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరం రేగుల గండి అటవీ ప్రాంతంలో పనిచేసేందుకు వెళ్లిన కూలీలకు కనీసం ఆటో కిరాయిలు కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పిట్టల నాగమణి, మాచారపు లక్ష్మణరావు, బోడ నాగమణి, సైలేజా, కళ్యాణి, రజిత, వాసవి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ సభ కరపత్ర ఆవిష్కరణ

**దేవరుప్పుల, విశాలభారతి:** సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ కరపత్ర ఆవిష్కరణ సేవాలాల్ సేన దేవరుప్పుల మండల కమిటీ అధ్యక్షులు కునుసోత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో జరిగింది .ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ , సంతు తపస్వి జగద్గురు శ్రీ రామ్ రావు మహారాజ్ ఆశీస్సులతో గత 09-09-2015న సేవాలాల్ సేన స్థాపించబడిందని, సేవాలాల్ సేన అనేది ఒక పేరు మాత్రమే కాకుండా గిరిజనులు కోల్పోతున్న సంస్కృతి, సాంప్రదాయాలు, పరిరక్షణతో పాటు, రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, సమానత్వం, స్వయం పాలన సాధన కోసం ఏర్పడిన ఉద్యమమని చెప్పారు. ప్రభుత్వాలు గిరిజన రిజర్వేషన్లను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, గిరిజన మేధావులు, విద్యావంతులు ముందుకు రావాలని. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన ఆవిర్భావానికి పది సంవత్సరాలు సంబరాలు ఈ నెల 14న జనగామ జిల్లా ఎస్ ఎస్ ఎన్ వేడుక మందిరంలో



దశాబ్ది జెండా ఆవిష్కరణ సభను ఘనంగా నిర్వహించనున్నట్లు. ఈ సభకు గిరిజన నాయకులు, మేధావులు హాజరవుతారు ఈ కార్యక్రమంలోసేవాలాల్ సేన జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ ధరావత్ ప్రకాష్, సేవాలాల్ సేన డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్నాయక్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ గేమనాయక్, రాము నాయక్, రామ్ దన్, స్వామి, లింగు, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## " భరోసా బస్సుయాత్ర " విజయవంతం చేయండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఉద్యమకారులకు భరోసా బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 13న ఉద్యమకారులకు భరోసా బస్సుయాత్ర ప్రారంభమవుతుందనీ 584 మండలాల కేంద్రంలో ప్రతి ఒక్క ఉద్యమకారుడు తో ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ,పెన్షన్, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల బస్సు యాత్ర కార్యక్రమానికి రాజకీయ పార్టీల మద్దతు తెలిపాలని కోరారు. ఈ



- రాజకీయ పార్టీల మద్దతు ఇవ్వండి
- ఈనెల 13న ఉద్యమకారులకు భరోసా బస్సుయాత్ర ప్రారంభం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్

కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాది రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగుతూ వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** మద్యం తాగుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధ్యాహ్నం 2:30 గంటలకు దుర్గానగర్ లోని వైష్ణవి వైన్స్ పర్మిట్ రూమ్ లో సుమారు 65 ఏళ్ల వ్యక్తి మద్యం తాగుతూ కింద పడి చనిపోయినాడు. గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం తాగడం వలన, మరేమైనా అనారోగ్యంతోగాని మరణించి ఉండవచ్చు అని పోలీసులు భావిస్తున్నారు. అనిపిస్తుంది. మృతుడి సంబంధీకులు 8712568230, 9490617459 సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.